# ఆన్‌లైన్ బెట్టింగ్‌పై తెలంగాణ
# సర్కార్ కీలక నిర్ణయం



**హైదరాబాద్, మార్చి 26 నవభూమి ప్రతినిధి–** ఆన్‌లైన్ బెట్టింగ్‌పై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గేమింగ్, రమ్మీ కేసులు, చర్యలకు ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ ప్రకటన చేశారు. బెట్టింగ్ యాప్‌లు, ఆన్లైన్ బెట్టింగ్లపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అందుకోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం వేయాలని నిర్ణయించామని.. కఠినమైన శిక్షల కోసం చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. బెట్టింగ్ నేరస్తుల పట్ల ప్రభుత్వం కఠినంగా ఉంటుందని స్పష్టం చేశారు. నేరస్థులను కఠినంగా శిక్షించడానికి ప్రతిపక్షాలు సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. గుట్కా వంటి నిషేధిత పదార్థాల సరఫరా పెరిగిందని తెలుస్తోందన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, రమ్మీకి ప్రచారం కల్పించినవారిని విచారించామని.. ప్రచారం చేసిన వారిని ప్రశ్నించడంతోనే సమస్య పరిష్కారం కాదన్నారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏర్పాటుతో అడ్డుకట్ట వేయాలని నిర్ణయించామన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ నేరాల్లో ఏ రకంగా భాగస్వామ్యం ఉన్నా చర్యలు తప్పవని స్పష్టం చేశారు

గతంలో వామన్ రావు దంపతులను నరికిచంపారని.. అయితే అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. గత సర్కార్ హయాంలో దిశ ఘటన జరిగిందన్నారు. 2020 దేశంలో మహిళలపై జరిగిన ఘటనపై నాలుగో స్థానంలో తెలంగాణ ఉందన్నారు. జూబ్లీహిల్స్ పబ్‌లో మైనర్ బాలికపై అత్యాచార ఘటనలో బీఆర్ఎస్ నేతల కొడుకులు ఉన్నారని తెలిసిందే అని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నప్పుడే పెట్టుబడులు వస్తాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగకుండా దురుద్దేశ్యంతో ప్రతిపక్షం ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. స్వార్థం కోసం ప్రభుత్వం మీద.. అభివృద్ధి మీద యాసిడ్ దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుట్రలు మానుకోవాలని.. విజ్ఞతతో మాట్లాడాలని హితవుపలికారు. ప్రతిపక్షాలకు సామాజిక బాధ్యత లేదా అని ప్రశ్నించారు. తెలంగాణను ఆదర్శంగా నిలపాలని చేస్తుంటే.. దురుద్దేశ్యంతో అడ్డుపడుతున్నారన్నారు. ధరల నియంత్రణలో తెలంగాణ నంబర్ వన్‌గా ఉందన్నారు. కడుపునిండా విషం పెట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

కేసీఆర్ కుటుంబంలో ఉండే పోటీ రాష్ట్రానికి శాపంగా మారిందన్నారు. వారు కోరుకున్నట్లు ఎన్నికలు రావన్నది గుర్తుంచుకోవాలని తెలిపారు. కేసీఆర్ వచ్చి కలిసినా గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడుతానన్నారు. పద్మారావు , కృష్ణమోహన్ రెడ్డి, యాదయ్య వచ్చి కలిశారని.. మంచిని మంచి అంటాము.. చెడును చెడు అంటామని తెలిపారు. తమను బద్నాం చేస్తే మంచిది కాదన్నారు. ముసుగు తొడుక్కుని వ్యవరించవద్దంటూ హితవుపలికారు. 'మేము వివక్ష చూపము.. ఉత్తుత్తి బడ్జెట్.. ఊదరగొట్టే బడ్జెట్ మేముపెట్టలేదు. చేసిందే చెబుతాం.. చేసేదే చెబుతాం. గతంలో కాగితాల మీద బడ్జెట్ పెట్టారు. కాగ్ మొట్టికాయలు వేసినా వారు మారలేదు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.




# ఢిల్లీ చేరుకున్న కాంగ్రెస్ నేతలు..
# కేబినెట్ కూర్పుపై కసరత్తు



**హైదరాబాద్,నవభూమి ప్రతినిధి–** పార్టీ అధిష్టానం పిలుపుతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు సోమవారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్నారు. మరి కాసేపట్లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో కానీ.. ఏఐసీసీ నూతన కార్యాలయంలో కానీ పార్టీ అధిష్టానం పెద్దలతో వీరంతా భేటీ కానున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా కేబినెట్ విస్తరణపై చర్చించనున్నారు. రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఆరు పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటిపై చర్చించనున్నారు.

సామాజిక సమీకరణలతోపాటు గతంలో ఇచ్చిన హామీల మేరకు వీటిని భర్తీ చేయాలని పార్టీ అధిష్టానాన్ని వారు కోరనున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సమావేశానికి తెలంగాణ వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్‌తోపాటు టీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సైతం హాజరు కానున్నారు. ఇక ఈ ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి వెంట డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఉన్నారు.

మరోవైపు.. రేవంత్ కేబినెట్‌లో ఆరుగురికి మంత్రి పదవులు కట్టబెట్టేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. మార్చి 30వ తేదీ ఉగాది. ఈ పండగ నాటికి కేబినెట్ కూర్పును పూర్తి చేయాలనే లక్ష్యంతో పార్టీ అధిష్టానం కృత నిశ్చయంతో ఉందని సమాచారం. ఆ క్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలను ఢిల్లీకి పిలిపించారనే చర్చ సాగుతోంది.

ఇంకోవైపు రంగారెడ్డి, హైదరాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల నుంచి కేబినెట్‌లో చోటు లేదు. దీంతో ఆ యా జిల్లాల్లోని వివిధ సామాజిక వర్గాల నేతలంతా రేసులో ఉన్నారు. ఇక నిజామాబాద్ జిల్లాలో సుదర్శన్ రెడ్డితోపాటు పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. అలాగే ఆదిలాబాద్ జిల్లాలో ప్రేమ సాగర్ రావుతోపాటు ఎమ్మెల్యే వివేక్ పేరు సైతం వినిపిస్తోంది. వాకాటి శ్రీహరి ముదిరాజ్ పేరు వినిపిస్తోంది. అదే విధంగా నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి పేరు సైతం వినిపిస్తోంది. అయితే ఎంపీ ఎన్నికల్లో భువనగిరి నుంచి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే.. కేబినెట్‌లో బర్త్ కేటాయిస్తామంటూ అధిష్టానం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఆఫర్ ఇచ్చినట్లు ఓ చర్చ సైతం గతంలో వైరల్ అయింది. ఆయన గెలుపుతో తనకు కేబినెట్‌లో చోటు కన్‌ఫార్మ్ అని రాజగోపాల్ రెడ్డి ఇప్పటికే ధీమా వ్యక్తం చేస్తున్నారు. అదీకాక.. రాజగోపాల్ రెడ్డికి కేబినెట్‌లో చోటు కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి సైతం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అనంతరం వీరంతా ఈ రోజు రాత్రి పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. అలాగే ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన విజయశాంతి పేరు సైతం కేబినెట్‌లో కూర్పు కోసం జరుగుతోన్న చర్చలో వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

# అసెంబ్లీ అంటే అదీ!

## ■ మల్లారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్, మార్చి 25 నవభూమి ప్రతినిధి–** మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఏది మాట్లాడినా సంచలనమే. ఏం చేసినా ఆసక్తికరమే. ఆయన మీడియా ముందుకు వచ్చారంటే చాలు ఏదో విషయంపై మాట్లాడుతూ నవ్వులు పూయిస్తుంటారు. ఇప్పుడు తాజాగా మల్లారెడ్డి అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో.. అప్పటి అసెంబ్లీ సమావేశాలు.. ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల మధ్య వ్యత్యాసాలను చెప్పుకొచ్చారు. గతంలో అసెంబ్లీని ప్రజలు ఆసక్తిగా చూసేవారని అన్నారు. ఇప్పుడు మాత్రం బట్టలు విప్పుడు, కత్తులు దూసుడే అన్నట్లుగా సమావేశాల్లో కనిపిస్తోందంటూ కామెంట్స్ చేశారు. అంతే కాకుండా అసెంబ్లీ లాబీలో మల్లారెడ్డి, వివేక్ మధ్య జరిగిన సంభాషణ కూడా ఆసక్తికరంగా మారింది.

పార్లమెంట్‌లో ఆనాడు మాజీ ప్రధాని వాజుపేయి లాంటి వారు మాట్లాడుతుంటే దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూసేవారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి లాంటి నాయకులు సభలో మాట్లాడుతుంటే ప్రజలు టీవీలకు అత్తుకుని పోయేవారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అసెంబ్లీలో కేసీఆర్ ఏం మాట్లాడతారని ఆసక్తి ఉండేదని చెప్పుకొచ్చారు. కానీ.. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో మాత్రం బట్టలు విప్పుడు, కత్తులు దూసుడే కనిపిస్తోందంటూ మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడీ కామెంట్స్ సంచలనంగా మారాయి.

ంల్లారెడ్డి, వివేక్ మధ్య ఆసక్తికర సంభాషణ

ఇక.. అసెంబ్లీ లాబీలో మల్లారెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. ఈరోజు అసెంబ్లీ లాబీలో మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేక్ ఒకరికొకరు ఎదురుపడ్డారు. 'వివేక్‌ను.. నమస్తే మంత్రి గారు' అంటూ మల్లారెడ్డి పలకరించారు. ఇందుకు థాంక్స్ మల్లన్న అని పలకరించారు వివేక్ వెంకటస్వామి. రాష్ట్రంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్యామిలీ, వివేక్ వెంకటస్వామి ఫ్యామిలీదే హవా నడుస్తోందంటూ మల్లారెడ్డి కామెంట్స్ చేయగా.. బీఆర్ఎస్ హయంలో కేసీఆర్, మల్లారెడ్డిదే హవా నడిచిందని వివేక్ సమాధానం ఇచ్చారు. 'మేము అధికారం కోల్పోయాం మాదేం లేదన్న' అంటూ మల్లారెడ్డి అనడంతో ఇద్దరు నేతల మధ్య నవ్వులు పూశాయి.

# విద్య వ్యవస్థలో మార్పులు తీసుకొస్తాం



**హైదరాబాద్, మార్చి 25 నవభూమి ప్రతినిధి–** విద్యాశాఖ బడ్జెట్ పద్దుపై అసెంబ్లీలో ఇవాళ(మంగళవారం) చర్చ జరిగింది. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమాధానం ఇచ్చారు. గత ఏడెనిమిదేళ్లుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని..ఇది మంచి పరిణామం కాదని చెప్పారు. 662 రెసిడెన్షియల్ స్కూళ్లు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని అన్నారు. సుమారు 2 లక్షల మంది విద్యార్థులు అరకొర వసతులతోనే చదువుకొంటున్నారని చెప్పారు. స్కూళ్లు మంజూరు చేయడం మంచిదే.. కానీ వసతులు కూడా కల్పించాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతూ పాఠశాలలకు పంపించే పరిస్థితి ఉండకూడదని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. స్కూల్‌లో ఉన్న పిల్లల గురించి ఇంటిదగ్గర ఉన్న తల్లిదండ్రులు ఆందోళన చెందే పరిస్థితులు ఉండకూడదని మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు. అన్ని స్కూళ్లలో అవసరమైన దిద్దుబాటు చర్యలు ప్రారంభించామని అన్నారు. విశాల తరగతి గదులు, ల్యాబులు, తాగునీటి వసతి, క్లీన్ వాష్ రూమ్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ టీచర్లంతా మెరిటోరియస్.. వారు తాము పనిచేసే విద్యా సంస్థలను ఓన్ చేసుకోవాలని సూచించారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను రూ.11,600 కోట్లతో ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు ఎడ్యుకేషన్ కమిషన్ సూచనల మేరకు విద్యా వ్యవస్థను బాగుచేస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. 11 వేలకు పైగా టీచర్లను భర్తీ చేశామని ఉద్ఘాటించారు. 12 యూనివర్సిటీలకు వీసీలను నియమించామని గుర్తుచేశారు. కొత్త కోర్సులను పరిచయం చేశామని తెలిపారు. పిల్లల పాఠశాలల పెంచేందుకు, ఎంఎన్‌సీ కంపెనీలు, విదేశీ యూనివర్సిటీలతో తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీలు ఒప్పందం చేసుకున్నాయని తెలిపారు.

సీపీఎం నేతల రామోజీ ఫిల్మ్ సిటీ ముట్టడిలో తీవ్ర ఉద్రిక్తత 4

## రామన్ గౌడ్‌ను పరామర్శించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పగిడాల శ్రీనివాస్



**వీపనగండ్ల, మార్చి 27 నవభూమి-**వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట గ్రామం సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్ భార్య రాధమ్మ కొద్ది రోజుల క్రితం చనిపోవడం విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు పగడాల శ్రీనివాస్, మాజీ జెడ్ పి టి సి మాధురి కిరణ్ గౌడ్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రామన్ గౌడ్ కు మనోధైర్యం చెప్పారు

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు రండి

### స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు ఆహ్వానం

### అంబేద్కర్ గొప్ప సంఘ సంస్కర్త

### మరణం లేని మహనీయుడు

### కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ మేన భీంభరత్



**చేవెళ్ల మార్చి 26 నవభూమి :** షాబాద్ మండలం చందన వెల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ మేన భీంభరత్, అంబేద్కర్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం చందనవెల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై పాల్గొనాలని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీంభరత్, అంబేద్కర్ కమిటీ నాయకులు ఆయనకు ఆహ్వానం పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా భీంభరత్ మాట్లాడుతూ..అంబేద్కర్ గొప్ప సంఘ సంస్కర్త, మరణం లేని మహనీయుడని, బాబా సాహెబ్ మన భావాల్లో ఎప్పుడూ బతికి ఉంటారని, అలాంటి గొప్ప మహనీయుని విగ్రహ ప్రతిస్థాపన గ్రామ గ్రామాన నెలకొల్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ స్వామి , బాలకృష్ణ ,నరేష్ , ప్రవీణ్ ,మల్లేష్ , వెంకటేష్ , శ్రీహరి , వెంకటయ్య ,మల్లేష్ , శ్రీకాంత్ , కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి ఆడపిల్లలే మా బంగారు తల్లులు

### ఐసిడిఎస్ స్పెషల్ ఆఫీసర్ సునీత

**సత్తుపల్లి, నవభూమి, మార్చి 26 :** ఆడపిల్లలకు బంగారు భవిష్యత్తు ఉందని వారిని సంరక్షించాల్సిన బాధ్యత తల్లిదండ్రులకు ఉందని పుట్టబోయే ఆడపిల్లలందరూ మా బంగారు తల్లులని ఐ సి డి ఎస్ స్పెషల్ ఆఫీసర్ సునీత అన్నారు. ఐసిడిఎస్ కల్లూరు ప్రాజెక్ట్ సిడిపిఓ నిర్మల జ్యోతి ఆధ్వర్యంలో ఆడపిల్లకు జన్మనిచ్చిన అశ్విని బాలింత గృహంలో బేటి జన్మోత్సవ్ కార్యక్రమం నిర్వహించారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

- విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వైద్యాధికారిని విధుల నుండి తొలగింపు
- ఇద్దరు వైద్యులకు షోకాజు నోటీసులు
- మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష





**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఒకరిని విధుల నుండి తొలగిస్తూ, మరో ఇద్దరు వైద్యాధికారులకు షోకాస్ నోటీసులుఅందించాలని, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి , జిల్లా వైద్యధికారిణి ని ఆదేశించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అక్కడ విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన డాక్టర్లకు షోకాజు నటీసులు జారి.. అనంతరం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో బుధవారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో జిల్లాలో మాతా శిశు మరణాలు, మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలపై కలెక్టర్ వల్లూరు క్రాంతి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అజ్మనాజ్ ఆసుపత్రికి వచ్చిన గర్భిణులను ప్రైవేట్ ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నట్లు విచారణలో తేలడంతో డాక్టర్ అజ్మనాజ్ ను విధులను తొలగించాలని డిఎం అండ్ హెచ్ ఓ గాయత్రి దేవి కి ఆదేశించారు. దౌల్తాబాద్ ,మల్చల్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ఇద్దరు డాక్టర్లకు షోకాజు నోటీసులు అందజేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2023 -24 సంవత్సరం పోల్చితే 2024-25 సంవత్సరంలో మాతా శిశు మరణాలు 50% తగ్గినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే లో రిస్కు కేసులు ఏరియా ఆసుపత్రిలో వైద్యం అందించేలా చూడాలన్నారు. హై రిస్కు కేసులో రెఫర్ చేస్తున్నప్పుడు డాక్టర్లు సమన్వయంతో కోఆర్డినేషన్ చేసుకోవాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు క్రమం తప్పకుండా గర్భిణులను పరిశీలించి వారికి సూచనలు సలహాలు, పౌష్టికాహారం, మందులు వాడేలా చర్యలు చేపట్టాలన్నారు. గర్భిణులకు సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకునేలా చూడడంతో పాటు మందులు వాడేలా పౌష్టికాహారం తీసుకునేలా చూస్తే చాలా వరకు సమస్యలు తగ్గుతాయి అన్నారు. వైద్యాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, సెంటర్లలో తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి గాయత్రి దేవి, జిజిహెచ్ సూపర్డెంట్ అనిల్ కుమార్, జిల్లాలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యాధికారులు ఏఎన్ఎంలు ,ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## సింగిరెడ్డి రాజేశ్వర్ మాదిగ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

- ఉద్యమంలో జైలు జీవితం గడిపి, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఉద్యమ నాయకులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలి
- మీసాల రామన్న మాదిగ
- తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు



**వీపనగండ్ల మార్చి 27 నవభూమి-** సరైన ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో కీలక భూమిక పాత్ర పోషించి జైలుకు వెళ్లి, జాతి కోసం ఎన్నో పోరాటాలు చేసిన తొలి ఉద్యమ నాయకుడు, సింగిరెడ్డి రాజేశ్వర్ మాదిగ ఈరోజు ఉదయం గుండెపోటుతో మరణించడం బాధాకరమని, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ తీవ్ర దిబ్బ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీసాల రామన్న మాట్లాడుతూ,,, ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఎన్నో పోరాటాలు చేసిన రాజేశ్వర్ మాదిగ కుటుంబానికి ప్రభుత్వం నుండి హార్దిక సహాయం ఇప్పించే విధంగా రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. మరి అదే విధంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో జైలు జీవితం గడిపిన వారిని, ఉద్యమంలో ఎన్నో పోరాటాలు చేసి అనేక రోగాలతో ఇబ్బందిగా గురవుతున్న వారికి కూడా ఆర్థిక సహాయం అందే విధంగా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, దామోదర రాజా నరసింహ కు మీసాల రామన్న విజ్ఞప్తి చేశారు

## నిద్రావస్థలో గ్రామ పంచాయతీ సిబ్బంది

### రాంనగర్‌లో ఎక్కడ చూసినా పారిశుధ్య లోపం





**రామగిరి మార్చి 26 నవభూమి:** రామగిరి మండలం రాంనగర్ లోని కాల్వల లోని మురికి నీళ్లు రోడ్లపైకి వస్తున్న పట్టించుకునే వారే లేరు. గత కొన్ని రోజులుగా కాలువలను శుద్ధి చేయకుండ, చెత్త మొత్తం పేరుకుపోయి ఉంటు దోమలు చేరుతున్నాయి. ఎన్నిసార్లు చెప్పినా కూడా బోరింగ్ రిపేర్ చేయడానికి కూడా ఎవరు రావడం లేదనీ. నేడు రేపు అని కాలక్షేపం చేస్తున్నారనీ తెలిపారు రాంనగర్ వాసులు తెలిపారు

## జ్యోతిబాపూలే బాలుర హాస్టల్లో వైద్య శిబిరం

**టేకులపల్లి మార్చి 26 నవభూమి ప్రతినిధి:** స్థానిక మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర హాస్టల్ లో మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ , వైద్య బృందం కలిసి వైద్య శిబిరం నిర్వహించారు. పిల్లలకు ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వచ్చేవ్యాధులు, పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన పోషకాహారం, క్షయ, కుష్టు వంటి అంటూ వ్యాధులు, చర్మవ్యాధులపై అవగాహన కల్పించారు. పరీక్షల సమయంలో ఒత్తిడి, ఆందోళనలకు దూరంగా, ప్రశాంతంగా ఉండాలని, ఎక్కువ మంచినీరు తీసుకోవాలని, ఎక్కువ శక్తినిచ్చే ఆహార పదార్థాలైన ప్రోటీన్లు కలిగిన గుడ్డు, పప్పులు, పెరుగు, పాల ఉత్పత్తులు తీసుకోవాలని, తగినంత నిద్ర, పరీక్షలు విజయవంతంగా ముగించడానికి ఉపయోగపడతాయని, అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ఆరోగ్యకరమని పిల్లలకు సూచించారు.



## మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అందజేత

**చేగుంట మార్చి 27 నవభూమి-** మహిళ రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అందజేస్తున్నామని మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన మహిళా రైతులకు 50% , ఇతర రైతులకు 40% సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందించడం జరుగుతుందని తెలిపారు. చేగుంట మండలానికి 4 చేతితో నడిచే బ్యాటరీ పంపులు, 3 పవర్ స్ప్రేయర్స్, 1 రోటవేటర్, 1 విత్తనాలు ,ఎరువులు వేసే యంత్రం, 2 ట్రాక్టర్ తో నడిచే పరికరాలు, 1 ట్రాక్టర్ కేటాయించబడిందని తెలిపారు. కేవలం మహిళా రైతులకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నారు. దీని కోసం రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ లను దరఖాస్తు ఫారం తో కలిపి మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఈనెల 28వ తేదీ లోపు ఇవ్వాలని వ్యవసాయ అధికారి హరిప్రసాద్ తెలిపారు.మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అందజేస్తున్నామని మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ తెలిపారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**చేగుంట మార్చి 27 నవభూమి-** బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం అందచేసిన సాయికుమార్ గౌడ్ వడియరం గ్రామానికి చెందిన కుర్ర లక్ష్మి గారు మరణించిన విషయం తెలుసుకొని చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబాని పరామర్శించి 50 కిలోల బియ్యం అందచేసిన యువ నాయకుడు అంకన్న గారి సాయికుమార్ గౌడ్ మరియు వెంకట్ గౌడ్ అందించారు ఈ కార్యక్రమంలో ఏకలవ్య సంఘం(ఎరుకలి)సభ్యులు పాల్గొన్నారు

## పుట్టినరోజు సందర్భంగా చలివేంద్రం కేంద్రాన్ని ప్రారంభించిన అయిత పరంజ్యోతి



**చేగుంట మార్చి 27 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో ప్రముఖ సంఘ సేవకులు అయిత పరం జ్యోతి తన పుట్టినరోజు పురస్కరించుకొని చలివేంద్రం ఏర్పాటు చేశారు. బాటసారుల దాహం తీర్చుటకు నాకు ఎంతగానో ఆనందంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్, సొసైటీ డైరెక్టర్ అయిత రఘురాములు, భాగ్యరాజు, జూకంటి రాజు గౌడ్, స్టాలిన్ నర్సింలు, టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీశైలం శ్రీనివాస్, పుర్ర ఆగం, ఎర్ర యాదగిరి, మల్లేష్,కమ్మరి వెంకటేశం, సంద్రగు నర్సింలు, సోమరాజు, తదితరులు పాల్గొన్నారు

## రూ.4 కోట్లు నష్టపోయిన కాంట్రాక్టు కార్మికులు: ఐఎన్‌టియుసి

**బూర్గంపాడు మార్చి 26 నవభూమి:** 13వ వేతన ఒప్పందములో కాంట్రాక్టు కార్మికుల మినిట్స్ ఆఫ్ ది కన్సాలిడేషన్ ప్రొసీడింగ్స్ 6 ఏప్రిల్ 2022, క్లాజు నెం.4 స్కిల్ అప్ గ్రేడేషన్ ప్రకారం

# శాంతి, సహనం ,సామరస్యతకు ప్రతీకే (రోజా )ఉపవాసం

- మహమ్మద్ హమీద్షా మియా సాహెబ్ సైలని బాబా
- తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల పరకాల1లో దావత్ -ఏ- ఇఫ్తార్ విందు ఏర్పాటు











**ఓగులాపూర్ సైలని నగర్ మార్చి 26 నవభూమి** ఈరోజు ఎస్ వబి ఐ టి క్యాంపస్ నందు తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల మరియు కళాశాల లో పవిత్ర రంజాన్ రంజాన్ మాసంలో ఉపవాసం చేస్తున్న వారికోసం దావత్ -ఏ- ఇఫ్తార్ విందును పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హాట్కార్ మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయ బృందం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో సైలాని నగర్ లో ఉన్నటువంటి సైలని బాబా దర్గా పీఠాధిపతి మొహమ్మద్ హమీద్ షా మియా సైలాని బాబా ఖనఖ్ -ఈ -సైలనియా మరియు డాక్టర్ మఖ్దుమ్ మహబూబ్దిన్ తెలుగు ఉపన్యాసకులు జనాబ్ మొహమ్మద్ అబ్దుల్ రషీద్ సాహెబ్ దావత్ ఏ ఇస్తాన్ విందు లో పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ మఖ్దుమ్ మాట్లాడుతూ ఇస్లాం మతం యొక్క గొప్పతనం మరియు పవిత్ర రంజాన్ మాసంలో భక్తిశ్రద్ధలతో ఉండే రోజా ఉపవాసం శరీరానికి మరియు ఆత్మకు మరియు మెదడుకు శాంతికి సహనానికి సంబంధించిన విషయాలని భూమిలో ఉన్నటువంటి బంగారం ఖనిజాలు విలువైనవి ఉన్నప్పటికీ ఇంతటి భూమి మీద నిలబడే శక్తి మానవుడికి ఉంది కాబట్టి అన్ని జీవులలో మానవుడి యొక్క మేధస్సు గొప్పదని మరియు విద్యార్థి దశలో కష్టపడి చదివితే సాధించ లేనిది ఏది లేదని ఉపవాసం అనేది కేవలం కడుపుకు సంబంధించింది కాదని కంటికి నోటికి కంటికి మెదడుకు శరీర భాగాలన్నింటికీ సంబంధించిందని వాటిని కనుక నియంత్రణలో ఉంచుకుంటే మానవుని శరీరం ఒక ఆయుధంగా మారుతుందని మానవుడి మేధస్సు ప్రజ్ఞ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని విద్యార్థులకు చదువు యొక్క మరియు ఉపవాసం యొక్క మతం యొక్క గొప్పతనాన్ని గురించి డాక్టర్ డా.మఖ్దుమ్ వివరంగా వివరించడం జరిగింది ఈ సందర్భంగా మహమ్మద్ హమీద్ షా సైలని బాబా మాట్లాడుతూ శాంతి సహనం సామారస్యతకు క్షేమంగా రోజాను భావించవచ్చని ఉపవాసం అనేది అందరికీ సంబంధించిందని ఉపవాసం వల్ల శరీరం ఆయురారోగ్యాలు కూడా పెంచుకోవచ్చని విద్యార్థుల భవిష్యత్తు గురించి విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించాలని విద్యార్థులకు వివరించడం జరిగింది మరియు తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల మరియు కళాశాల పరకాల బాలురవన్ ప్రిన్సిపాల్ రమేష్ లాల్ మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసం సంవత్సరంలో ఒకసారి వచ్చే ఈ మాసంలో అందరూ ఎంతో సహనంతో శాంతితో ఐక్యమత్యంతో ఉపవాసం ఉండడం జరుగుతుందని విద్యార్థులకు ఉపవాసం యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది మరియు క్రమశిక్షణతో విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్చుకుంటున్నారని వివరించడం జరిగింది కార్యక్రమంలో పాఠశాల మరియు కళాశాల కోఆర్డినేటర్లు శేఖర్ సార్ మరియు చైతన్య మేడం మల్లేశం సార్ మాధవి మేడం ,మల్లికాంబ మేడం, కుమారస్వామి సార్ శ్రీకాంత్ సార్, నగేష్ సార్, రమా మేడం ఉమా మేడం, సాయి లత మేడం, సత్యం సార్ ,తిరుపతి సార్ ,కీర్తి రాజేష్ సార్, ఉపేందర్ సార్, శశిధర్ సార్ ఆర్టు రాజశేఖర్ సార్, ఇక్బాల్ సార్ మైమూన మేడం, జరీనా మేడం ,నజీరున్నీసాసా మేడం వెంకటరమణ సార్, పీఈటి మల్లేశం సార్, డిప్యూటీ వార్డెన్ ఇలియాస్ సార్ ,అనితారత్నం మేడం, వాచ్మెన్ ముస్తఫా, సాదిక్ మరియు జహీర్ ,శాంత మరియు పద్మ ,లక్ష్మీ, వనిత, రాజు ,అన్నపూర్ణమ్మ ,ఉమర్ బాయ్ తదితరులు పాల్గొనడం జరిగింది

# కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలి

- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల
- బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలి



**పాల్వంచ మార్చి 26 నవభూమి ప్రతినిధి:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు వివరించాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పట్టణ పరిధి లోని అయ్యప్ప నగర్ లోగల మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు, సబ్సిడీపై గ్యాస్, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న ధాన్యం కొనుగోలుపై క్వింటాలుకు 500 రూపాయల బోనస్ వంటి అనేక పథకాలు చేపడుతున్నదని, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి ప్రచారం గావించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు తమ సత్తా చాటాలని కొత్వాల అన్నారు. బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై చేస్తున్న అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలని, ఇటీవల బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం పై గోబెల్స్ ప్రచారాలతో ఆరోపణలు చేస్తున్నారని, కాంగ్రెస్ కార్యకర్తలు వారి అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలని కోరారు. రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి, రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే న న్నారు. తెలంగాణాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. ఈ సమావేశం లో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, కాంగ్రెస్ నాయకులు ఎస్వీఆర్కే ఆచార్యులు, కాల్వ భాస్కర్ రావు, దేవీలాల్ తదితరులు పాల్గొన్నారు